## 19 దేవుని మందిరావరణములు

(దావీదు కీర్తన 84)

రా - హిందుస్థాని ముఖారి తా - జుల్వ

(చాయః సాక్ష్యమిచ్చెద)

చూడ గోరెద - దేవ - మంది రావరణములను - చూడ గోరెద = చూడ నాకు నాశ గలదు - సుంద రావరణము లవి = చూడ నాదు ప్రాణమెంతో - సొమ్మసిల్లుచున్నదహో ॥చూడ॥

1. నీదు నివాసములు జూడ - నెంతో రమ్యమై తనర = నాదు హృదయమునకు నా - నంద మిచ్చు నిపుడు నెపుడు ॥జూడ॥
2. జీవము గల ప్రభుని జూడ - జీవి నాలో కేక వేసె = కోవెలలకు దొతికె గూటి - తావు నీ మందిరమున ॥చూడ॥
3. పిచ్చుకలకు దొతికె స్థలము - ముచ్చట బలిపీఠ మెదుట = పెట్టు కుతూహలముతోను - పిల్లల నవి మందిరమున ॥చూడ॥
4. నీదు మందిరంబులోన - నిత్యవాసులైనవారు = నిక్కముగను ధన్యులగుచు - నిన్ను నన్నుతింతు రహో ॥చూడ॥
5. ప్రభుని వలన బలము నొందు - ప్రజలు ధన్యులగుదు రిల = ప్రాణ ప్రియము యాత్ర సేయు ప్రజల మార్గ మమర ధరను ॥చూడ॥
6. నీదు యావరణములలో - నేను నొక్క దినము గడుప = నెంతో విలువ గల నాకు - వేయినాళ్ల బ్రతుకు కన్న ॥చూడ॥
7. కానరండు మనము నిపుడె - మనము లలర ప్రభుని జూడ = మందిరమున కేగి నిండు - మనశ్శాంతి బొంది బ్రతుక ॥జూడ॥

- ఎం. జే రామాంజులు

## 20 త్ర్యేక దేవుని స్తుతి

రా - శంకరాభరణము తా - అట

పరిశుద్ధ పరిశుద్ధ - పరిశుద్ధ ప్రభువా = వరదూత లైన నిన్ - వర్ణింపఁ గలరా ॥పరిశుద్ధ॥



1. పరిశుద్ధ జనకుఁడ - పరమాత్మరూపుఁడ = నిరుపమ బలబుద్ధి - నీతి ప్రభావా ॥పరిశుద్ధ॥
2. పరిశుద్ధ తనయుఁడ - నరరూపధారుఁడ = నరులను రక్షించు - కరుణా సముద్రా ॥పరిశుద్ధ॥
3. పరిశుద్ధ మగు నాత్మ = వరము లిదు నాత్మ = పరమానందప్రేమ - భక్తుల కిడుమా ॥పరిశుద్ధ॥
4. జనక కుమారాత్మ - లను నేక దేవా = ఘనమహిమ చెల్లును - దనర నిత్యముగాఁ ॥పరిశుద్ధ॥

- యెషయా వీరమార్టిన్

## 21 త్రిత్వమునకు స్తుతి

రా - కాంభోజి (చాయః యేసు నీ నామామృతము) తా - ఆది

త్రిత్వమై నిత్యత్వమున నే - కత్వమగు దేవా - నీ = సత్యసామర్థ్యత్వముల నిజ - తత్వము గణించి నిను నిత్యము స్తుతించెదను ॥త్రిత్వమై॥

1. ఎల్లలోకంబుల సృజించిన - చల్లని తండ్రి - నా = యుల్లమున నీ గొప్ప వింత - లెల్ల సంతసిల్ల శో - భిల్లఁ దలంచెదను ॥త్రిత్వమై॥
2. వాసి కెక్కిన పరమరాజ్యని - వాసమును విడిన - శ్రీ = యేసునాధుం డను కుమారా దోషుల దోసంబులెల్లఁ - గాచి రక్షించినావు ॥త్రిత్వమై॥
3. ఆదరణకారుండ వగు శు - ద్ధాత్ముడా దేవా - యా = మోద నామము నంపఁబడి యేసు - నాధుని సుబోధ లెల్ల - బోధపరచి పాదుకొల్పు ॥త్రిత్వమై॥
4. ఓపితా సుతా శుద్ధాత్మ - ఒక్క దేవుఁడవు - ఎల్ల - పాపులను రక్షింప మిగుల - నోపికతో నాపదలు - బాపి కృపఁ జూపినావు ॥త్రిత్వమై॥